News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :325 | ఖమ్మం | గురువారం,జనవరి 4, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

- అనుమతి ఒకరకంగా నిర్మాణం మరో రకంగా
- సంబంధిత అధికారులకు కనిపించని నిర్మాణాలు
- ఎవరైనా తెలియజేస్తే మాకు ఫిర్యాదు వస్తేనే చర్యలు తీసుకుంటాం
- ఫిర్యాదు లేకపోతే మా పరిధి కాదు
- ఫిర్యాదు ఇచ్చేది ఎవరు? చర్యలు చేపట్టేది ఎవరు?
- గాలికి వదిలేస్తున్నా భద్రత అంశాలు .
- తమకేమీ కానరావన్న స్థితిలో మున్సిపల్ అధికారులు
- మామూళ్లు ఇస్తే చాలు భద్రత మాకు సంబంధంలేదు .
- చోద్యం చూస్తున్న అగ్నిమాపక అధికారులు..

# అక్రమ కట్టడాలకు
# అడ్డుకట్టేదెవరు?




అడ్డగోలు నిర్మాణాలు యధేచ్చగా కొనసాగుతున్నా సంబంధిత మున్సిపల్ అధికారులు మౌనం వహించడం భవిష్యత్తు తరాలకు శాపంగా మారనుంది.తమకు వచ్చే మామూళ్లతో అక్రమ నిర్మాణాలను చూసీ,చూడనట్లుగా వ్యవహరించడం సత్తుపల్లి మున్సిపాలిటీలో సర్వ సాధారణంగా మారింది. సత్తుపల్లి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలపై సి కే న్యూస్ ప్రత్యేక కథనం.
-సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.

వివరాలు 2లో..



## సంక్రాంతికి ఆరు రోజులు సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




- జనవరి 12 నుంచి 17 వరకు సెలవు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం
- ప్రకటన విడుదల చేసిన డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్
- మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు సంక్రాంతి సెలవులు

వివరాలు 2లో..

## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు




- 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం
- సాంకేతిక సర్వీసుల అదనపు డీజీపీగా వీవీ శ్రీనివాసరావు నియామకం
- పోలీసు నియామక బోర్డు ఛైర్మన్‌గా అదనపు బాధ్యతల అప్పగింత

వివరాలు 2లో..

# అమరరాజా కంపెనీకి
# సహకరిస్తాం...

## కంపెనీ చైర్మన్ గల్లా జయదేవ్ తో చర్చలు

## 4,500 మందికి ఉద్యోగాలు దక్కే చాన్స్






సీకే న్యూస్ హైదరాబాద్ :తెలంగాణలో అమర్‌రాజా సంస్థ భారీ పెట్టుబడులు పెట్టనుంది. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ (గతంలో అమర రాజా బ్యాటరీస్) రాష్ట్రంలోని దివిటిపల్లిలో లిథియం అయాన్ బ్యాటరీల తయారీకి సంబంధించిన గిగా ప్రాజెక్టు నెలకొల్పుతోంది. మొత్తం రూ.9,500 కోట్ల పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో దాదాపు 4,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. దాదాపు అదే సంఖ్యలో పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఈ పరిశ్రమల స్థాపనకు సంబంధించిన పురోగతిపై సెక్రటేరియట్?లో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గల్లా జయదేవ్ తో చర్చలు జరిపారు. ఈసందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధి పథంలో అమర రాజా కీలక భాగస్వామి అని అన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తగినంత సహాయ సహకారాలను అందిస్తుందని భరోసా ఇచ్చారు. అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ గిగా ఫ్యాక్టరీ, ప్యాక్ అసెంబ్లీ, ఇ పాజిటివ్ ఎనర్జీ ల్యాబ్‌ల నిర్వహణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. క్లీన్ ఎనర్జీకి తెలంగాణ కట్టుబడి ఉందని, అడ్వాన్స్డ్ కెమిస్ట్రీ సెల్ వంటి అధునాతన స్టోరేజీ టెక్నాలజీలకు, కొత్త పరిశ్రమల స్థాపనకు తెలంగాణ రాష్ట్రం అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.



## ఆర్టీసీకి ప్రతి నెల మహాలక్ష్మి
# నిధులు ఇస్తాం

- ప్రయాణికులపై ఛార్జీ భారం మోపవద్దు: టీఎస్ ఆర్టీసీ అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సూచన
- మహాలక్ష్మి పథకం కింద ఇప్పటి వరకు 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణించారన్న మల్లు భట్టి
- టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున సహకారం ఉంటుందని హామీ
- నిధులను సమకూర్చాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు

వివరాలు 2లో..

కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ స్కీం కింద ఇప్పటివరకు రూ. 6.50 కోట్ల మంది మహిళలు ప్రయాణాలు సాగించడం గొప్ప విషయమని.. ఈ స్కీమ్ ను ఇలానే ప్రశాంత వాతావరణంలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. టీఎస్ఆర్టీసీకి ఆర్థిక శాఖ తరపున పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. నిర్వహణ వ్యయం మేరకు కావాల్సిన నిధులను సంస్థకు సమకూర్చాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. ఆర్టీసీ సిబ్బందికి రావాల్సిన బకాయిలు, సంస్థ అప్పులు, పీఎఫ్, సీసీఎస్, ఇతర సెటిల్ మెంట్లకు సంబంధించిన నిధులపై సమీక్షించి.. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని భట్టి చెప్పారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపైన సంస్థ

# అక్రమ కట్టడాలకు అడ్డుకట్టేదెవరు?





- మొదటి పేజి తరువాయి

అక్రమ కట్టడాలు ఆకాశాన్ని అంటుతున్నాయి ,నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భారీ అపార్ట్మెంట్లు భద్రతా అంశాలను నిర్మాణదారులు గాలికి వదిలేస్తున్నారు. పట్టించుకోవాల్సిన మున్సిపల్ అధికారులు మామూళ్ల మత్తులో తాగుతున్నారు, ఫైర్ సేఫ్టీ విషయంలో తమకేమీ తెలియదని చోద్యం చూస్తున్న అగ్నిమాపక అధికారులు. సత్తుపల్లి పట్టణ ప్రాంతంలో అట్టగోలుగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వెంచర్లు, అపార్ట్మెంట్లు ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారు...నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అని పర్యవేక్షించాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. పట్టించుకోవాల్సిన సంబంధిత మున్సిపల్ శాఖ , అగ్నిమాపక శాఖ అధికారులు కనీసం అటువైపు కూడా కన్నెత్తిచూడటం లేదు. నానాటికి పెరుగుతున్న జనాభాతో పాటు సత్తుపల్లి పట్టణం అభివృద్ధి చెందుతుంది.. దీనిని దృష్టిలో ఉంచుకొని ఇళ్ల నిర్మాణాలు, అపార్ట్మెంట్లు పెద్ద సంఖ్యలో చేపడుతున్నారు . ఇదే సందర్భంలో ఇక్కడ అడ్డగోలుగా అపార్ట్మెంట్ల నిర్మాణం సాగుతుంది.. నిర్మాణానికి అనుమతులు లేకున్నా తమకు అధికారుల అండ ఉందని నిబంధనలను తుంగలో తొక్కి నిర్మాణాలను చేపడుతున్నారు ఈ నిర్మాణాలతో చుట్టుపక్కల వారికి సైతం ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయి.. అపార్ట్మెంట్లు మరియు గృహ నిర్మాణానికి మున్సిపల్ శాఖ నుండి అనుమతులు తీసుకుని దానికి అనుగుణంగా నిర్మించేలా చూడాల్సిన అధికారులు తమకందుతున్న ఆమ్యామ్యాలతో అటువైపు కూడా తిరిగి చూడటం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

సత్తుపల్లిలో జి ప్లస్ 5 వరకు నిర్మాణానికి అనుమతి ఉంటుంది. కానీ కొందరు ఆకాశాన్ని అంటే విధంగా నిర్మాణాలు , పార్కింగ్ ప్లేస్ ఉండాల్సిన దగ్గర కమర్షియల్ షాపులు, పెంట్ హౌస్ లు ఫైర్ సేఫ్టీ ప్రకారం సెట్ బ్యాక్ లు గాని వదలకుండా నిర్మాణాలు చేపడుతున్నారు .సంబంధిత నిర్మాణాలకు ఫైర్ సేఫ్టీ కావలసిన నిబంధన మేర స్థలం కూడా లేకపోవడం గమనార్హం.

నిర్మాణాలు ఆపకుండా నిర్మిస్తూ తమను ఎవరూ ఏం చేస్తారన్నట్లుగా అక్రమ నిర్మాణాలకు చేపడుతున్నారు. సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంతం కావడంతో ఇక్కడ నిర్మిస్తున్న ఈ అపార్ట్మెంట్లు ఎంతవరకు భద్రంగా ఉంటాయో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. .గత ప్రభుత్వం లో జరిగిన అక్రమ నిర్మాణాలను ప్రస్తుతం ఏర్పడిన కొత్త ప్రభుత్వ%శీ% అయినా అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ అపార్ట్మెంట్ల పై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### సత్తుపల్లి మున్సిపల్ అధికారిని వివరణ

పట్టణంలో అక్రమ కట్టడాల సంబంధించి ఫిర్యాదు ఇప్పటివరకు రాలేదు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పనిసరిగా వాటిపై కఠిన చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము అని తెలియజేసినారు.

# సంక్రాంతికి ఆరు రోజులు సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతికి సెలవులు ప్రకటించింది. పండుగను పురస్కరించుకొని జనవరి 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు సెలవులు ఉంటాయని తెలిపింది. ఈ మేరకు డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటన విడుదల చేసింది. మిషనరీ స్కూళ్లకు మినహా అన్ని స్కూళ్లకు ఈ సంక్రాంతి సెలవులు వర్తిస్తాయని పేర్కొంది. 13వ తేదీన రెండో శనివారం, 14వ తేదీ ఆదివారం అవుతోంది. ఇదే రోజున భోగి వచ్చింది. 15న సంక్రాంతి, 16న కనుమ పండుగ వున్నాయి. 17వ తేదీన పాఠశాలలకు ప్రభుత్వం అదనంగా సెలవును ప్రకటించింది. రెండో శనివారం, ఆదివారం కలిపి మొత్తం ఆరు రోజులు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. 18వ తేదీన అన్ని విద్యాసంస్థలు యథావిధిగా తెరుచుకోనున్నాయి.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

తెలంగాణ ప్రభుత్వం 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాంకేతిక సర్వీసుల అదనపు డీజీపీగా వీవీ శ్రీనివాసరావును నియమించింది. పోలీసు నియామక బోర్డు చైర్మన్‌గా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది. కో-ఆర్డినేషన్ డీఐజీగా గజరావు భూపాల్, మహిళా భద్రతా విభాగం డీఐజీగా రెమా రాజేశ్వరి, రాజేంద్ర నగర్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ-3గా ఆర్ వెంకటేశ్వర్లు, రామగుండం సీపీగా ఎల్ ఎస్ చౌహాన్, ఎల్బీ నగర్ డీసీపీగా సీహెచ్ ప్రవీణ్ కుమార్, టీఎస్ ట్రాన్సుకో ఎస్పీగా ఉదయ్ కుమార్ రెడ్డి, మాదాపూర్ డీసీపీగా జీ వినీత్‌లకు బాధ్యతలు అప్పగించారు.

# ఆర్టీసీకి ప్రతి నెల మహాలక్ష్మి నిధులు ఇస్తాం

- మొదటి పేజి తరువాయి

దృష్టి పెట్టి.. నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని అధికారులకు సూచించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి రోజు సగటున 27 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని, దాదాపు రూ.10 కోట్ల విలువైన జీరో టికెట్లను మంజూరు చేస్తున్నామని ఆర్టీసీ ఉన్నతాధికారులు వివరించగా.. రోజు వారీ నిర్వహణకు అవసమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ప్రజల సంస్థ అని.. దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. సంస్థను బలోపేతం చేయడానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై సంస్థ ఆలోచిస్తోందని, టికెట్ ఆదాయంపైనే కాకుండా.. లాజిస్టిక్స్, కమర్షియల్, తదితర టికెటేతర ఆదాయంపైనా సంస్థ దృష్టి పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం(జనవరి 03) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ)పై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కలిసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. టీఎస్ఆర్టీసీ ఆర్థిక పరమైన అంశాలు, మహాలక్ష్మి పథకం అమలు తీరు, ప్రభుత్వ ఆర్థిక సహాయం, తదితర విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి సంస్థ ఉన్నతాధికారులు వివరించారు.

## మల్లు భట్టి విక్రమార్కను సన్మానించిన ఓయూ విద్యార్థులు

ఓయూ జేఏసీ చైర్మన్ లోకేశ్ యాదవ్ ఆధ్వర్యంలో మల్లు భట్టిని కలిసిన విద్యార్థులు

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి.. కేక్ కట్ చేయించిన విద్యార్థులు

కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో మల్లు భట్టి కీలక పాత్ర పోషించారని వ్యాఖ్య



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు సన్మానించారు. భట్టి విక్రమార్కను, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను రాష్ట్ర సచివాలయంలో... టీపీసీసీ అధికార ప్రతినిధి, ఓయూ జేఏసీ చైర్మన్ లోకేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ విద్యార్థి నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుంచి బస్సుల్లో బయలుదేరి సచివాలయానికి చేరుకున్నారు. మల్లు భట్టితో విద్యార్థి నాయకులు కేక్ కట్ చేయించి, సన్మానించారు. మల్లు భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు సంబంధించిన ఫోటోలను లోకేశ్ యాదవ్ బహూకరించారు. ఈ సందర్భంగా లోకేశ్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 60 శాతం అవకాశాలు కల్పిస్తారని ఆకాంక్షించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పాలన అక్రమాలను, అన్యాయాలను ఎండగడుతూ మల్లు భట్టి విక్రమార్క 1365 కిలో మీటర్ల పాదయాత్ర చేశారని, తద్వారా కాంగ్రెస్ పార్టీకి బలం తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మల్లు భట్టి పాదయాత్ర ఎంతో దోహదపడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ముఖ్యపాత్రను పోషించిన మల్లు భట్టిని తాము సన్మానించామని తెలిపారు.

## అదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్!

బీఆర్ఎస్ పార్టీకి జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ రాజీనామా

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కంది శ్రీనివాసరెడ్డిని కలిసిన జనార్దన్

సీఎం, మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్న రాథోడ్ జనార్దన్



అదిలాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. అదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఇటీవలే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ బోజారెడ్డి పార్టీకి గుడ్‌బై చెప్పారు. తాజాగా బుధవారం రాథోడ్ జనార్దన్ పార్టీని వీడారు. ఆయనతో పాటు జైనథ్ మండల జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకటరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాను సమర్పించారు. ఆ తర్వాత వీరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జ్ కంది శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తాము కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇంఛార్జ్ మంత్రి ధనసరి సీతక్క ఆధ్వర్యంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

## వరంగల్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్

కాంగ్రెస్ లో చేరనున్న వరంగల్ కార్పొరేటర్లు, నేతలు

సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్న నేతలు

వరంగల్ మేయర్ పై అవిశ్వాసం పెట్టే దిశగా అడుగులు



: వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగలబోతోంది. వరంగల్ కార్పొరేషన్ కు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఇతర నేతలు కాంగ్రెస్ లో చేరనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో వీరు ఈ రోజు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కాంగ్రెస్ లో చేరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లు కొండా సురేఖ, కొండా మురళితో టచ్ లో ఉన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 66 మంది కార్పొరేటర్లు ఉన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున నలుగురు గెలిచారు. ఇప్పుడు సగానికి పైగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. మేయర్ గుండు సుధారాణిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు రెడీ అవుతున్నారు

# ముస్సిపల్ కార్యాలయం ముందు కార్మిక సిబ్బంది నిరసన....



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 03:రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ విధులను బహిష్కరించి బుధవారం రోజున ముస్సిపల్ కార్మిక సిబ్బంది ఆలేరు ముస్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.సమయానికి జీతాలు అందక కుటుంబాలను గడపడం చాలా కష్టతరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలను పంపిణీ చేయాలని వేడుకున్నారు.

# ప్రజ పాలన కార్యక్రమానికి హాజరైన బూర్గంపహాడ్ మండల జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,
లక్ష్మీపురం గ్రామ పంచాయతీ లో ఏవో శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజ పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకారణ కార్యక్రమం ఏర్పాటు చేశారు , ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరైన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత , ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలన్నీ ప్రజలందరు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని కోరుకున్నారు, దరఖాస్తు ఫారం పూర్తి చేయటం లో ఏమైనా సందేశాలు ఉంటే ఏర్పాటు చేసిన కౌంటర్లలో అడిగి తెలుకొని తగిన వివరాలతో దరఖాస్తు పూర్తి చేసి అధికారులకు అందజేయమని చెప్పారు, ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలతతో పాటు స్టానికి సర్పంచ్ సోంపక నాగమణి, వార్డు మెంబర్లు, పాలెం దివాకర్ రెడ్డి, చింత వెంకటరామిరెడ్డి, తాటి శ్రీను, ఏవో శంకర్ , సెక్రటరీ కిరణ్ , మరియు మండల అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నిర్ధారణ పరీక్ష యంత్రాల తరలింపును ఆపాలి.

- గత ప్రభుత్వ నిర్ణయాల అమలుపై సమక్షించాలి.
- టీ.బీ హాస్పటల్ ముందు సిపిఎం ధర్నా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 03,భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఉన్న క్షయ నిర్ధారణ పరీక్షా యంత్రాలను గత ప్రభుత్వం నిర్ణయం మేరకు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు తరలించడాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో టీబీ హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించి అడిషనల్ డీఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాసరావుకి వినతిపత్రం అందించారు . ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నరసారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు కేంద్రబిందువుగా ఉన్న భద్రాచలం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో గిరిజన గిరిజన పేద ప్రజలకు టీబీ వైద్యం అందుబాటులోకి తేవడం కోసం నాటి ఎమ్మెల్యే కుంజా బుజ్జి కృషి ఫలితంగా టీ.బీ హాస్పిటల్ ను భద్రాచలంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఫలితంగా వేలాదిమంది క్షయ రోగులు పరీక్షలు నిర్వహించుకోవడం, తగు వైద్యం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నేడు టీ.బి హాస్పిటల్ లోని పరీక్షా యంత్రాలను జిల్లా మెడికల్ హాస్పిటల్ కు తరలించాలని గత బి అర్.యస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని అన్నారు. ఈ అంశంపై గెలిచిన ఎమ్మెల్యే స్పందించక పోవడం శోచనీయమని అన్నారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర పేద ప్రజలు పెద్ద సంఖ్యలో క్షయ వ్యాధికి గురవుతున్నారని వారికి అందుబాటులో ఉన్న ఈ వైద్య పరికరాలను, తరలించడం తక్షణమే నిలిపివేయాలని సిపిఎం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గత ప్రభుత్వం చేసిన ఈ నిర్ణయాన్ని ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సమీక్షించి భద్రాచలం కేంద్రంగానే టీబీ వైద్య పరీక్షలను యంత్రాలను ఉంచాలని ఈ ప్రాంత ప్రజలకు టీబీ వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు, పారేల్లి సంతోష్ కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతామహాలక్ష్మి, ఎన్ నాగరాజు, ఎంవీఎస్ నారాయణ, మాజీ ఎంపీటీసీ చేగుండి శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు డి రామకృష్ణ ,బి ధర్మారావు, కాకా రమణ, కొరసా రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.

## ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన లక్ష్యం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ గ్రామ సభను ప్రారంభించిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించి నటువంటి ఆరు గ్యారంటీల హామీలు అర్హులైన పేదలకు ప్రతి ఒక్కరికి ఆరు పథకాలు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని ఈ యొక్క ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమాలు ఈనెల 6వ తారీఖు వరకు ఉంటాయని, అధికారుల నేరుగా ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తు స్వీకరిస్తారని చెప్పారు..ఈ ప్రజా పాలన గ్రామసభ లో

- మహాలక్ష్మి,
- రైతు భరోసా,
- ఇందిరమ్మ ఇండ్లు,
- గృహజ్యోతి,
- చేయూత,

పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ అర్హత గల ప్రతి ఒక్కరు వృద్ధాప్య పింఛన్లు,గ్యాస్, రేషన్ కార్డులు,పోడు భూమి పట్టాలు గురించి ప్రతి ఒక్క సమస్యను ఈ ప్రజా పాలనలో పెట్టండి అని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేస్తుందని ఆయన తెలిపారు అసెంబ్లీ ఎన్నికలలో వారిని భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గత ప్రభుత్వం దోచుకోవడం దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఎం లేదు అని ఆయన అన్నారు మీకు ఏ కష్టం వచ్చిన మణుగూరు లో ప్రజాభవన్ మీకు అందుబాటులో ఉంటుందని మీకు ఏ పని కావాలన్నా ఎవ్వరికి కూడా రూపాయి ఇవ్వొద్దని అలా ఎవరైనా డబ్బులు అడిగితే నా ద్రుష్టికి తీసుకొని రావాలని అయన అన్నారు అలాంటి వారిని కనీసం ప్రజాభవన్ గేటు కూడా తాకనివ్వను అని అన్నారు నా ఓటమి కోసం బి ఆర్ ఎస్ లో పని చేసిన ఏ ఒక్కరిని కూడా నా దగ్గరకు రానివ్వను అని నా గెలుపు కోసం కృషి చేసిన వారెవరు వాళ్ళని నా దగ్గరకు రానిస్తాను అని అపోహలు పెట్టుకోవద్దని నా కార్యకర్తలను నేను నా గుండెల్లో పెట్టుకొని ప్రతి ఒక్కరిని కాపాడుకుంటా అని ఆయన పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# పురుషోత్తపట్నంలో గ్రామసభకు ముఖ్యఅతిథిగా గుండాల ఎంపిటిసి.



సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03, పురుషోత్తపట్నం గ్రామం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో భాగంగా, బాలల గ్రామసభ, మహిళల గ్రామసభ, మరియు జనరల్ గ్రామ సభ జరగగా ముఖ్య అతిథిగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. గుండాల ఎంపిటిసి మాట్లాడుతూ, బాలల యొక్క శారీరక మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, మరియు విద్యాపరంగా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న వాటిని గురించి తెలిపారు, అంతేకాకుండా మహిళా గ్రామ సభను ఉద్దేశించి, ప్రస్తుత జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం, మహిళలను ఆర్థిక స్వాలంబన దిశగా, అగ్రభాగాన నిలుపుతూ, మహిళలకు పెద్ద తాంబూలాన్ని వేసి, అనేక సంక్షేమ కార్యక్రమాలు అయినటువంటి చేయూత, వైయస్సార్ ఆసరా అమ్మఒడి, ఇలాంటి ఎన్నో పథకాల ద్వారా మహిళలకు లబ్ది జరిగినట్లు తెలిపారు. సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ మాట్లాడుతూ, ఈ ప్రభుత్వంలో పిల్లలకు, మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాల ద్వారా ఎంతో మేలు జరిగినట్లు అంకెల రూపంలో తెలిపారు. జిల్లా కార్యదర్శి దామెర్లరేవతి మాట్లాడుతూ, జగనన్న ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, ఆడవారికి కూడా 50% పదవులు కట్టబెట్టారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం జరిగిన జనరల్ గ్రామసభలో, జమ ఖర్చుల గురించి సెక్రటరీ గారు తెలిపారు, అనంతరం ప్రజలు వారి యొక్క సమస్యలను గ్రామ సభకి తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, సెక్రటరీలు, వెంకటేశ్వర రావు, నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, డ్వాక్రా లీడర్లు, సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి. గ్రామ సభలో వెల్లువెత్తిన దరఖాస్తులు.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 2. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలలో దరఖాస్తు చేసుకున్న గ్రామ సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా సెక్రెటరీ నీరజారెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు గౌడ్.కో ఆప్షన్ నెంబరు రసూల్. ఎంపీటీసామరామిరెడ్డి. నరసింహ కాడిగల రవి మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆర్ గ్యారంటీ పథకాలకు ప్రజలలో స్పందన చాలా బాగా ఉన్నదని ఈ ఆరు గ్యారెంటీ పథకాల వలన నిజమైన అర్హులను ఎంపిక చేసి ప్రభుత్వము చొరవ తీసుకోవాలని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో మండలాధికారులు జిల్లా అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి జన్మదిన సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన.

వలిగొండ మండలం సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని సంఘసంస్కర్త భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి జన్మదినం సందర్భంగా స్థానిక ఎస్ వి జెడ్ పి హెచ్ ఎస్ వలిగొండ పాఠశాల మహిళా ఉపాధ్యాయులను స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ ఘనంగా శాలువాతో సన్మానించారు,ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ %చీ%.వెంకటేశ్, ప్రధానోపాధ్యాయులు %ూ%. భాస్కర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో గ్రామ సభ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

- అర్హులు అందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు వస్తాయి.

సీ కే న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం 6 గ్యారంటీ పథకాలకు గ్రామంలోని ప్రజలు దరఖాస్తులో పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామ సర్పంచ్ తుమ్మల పద్మమ్మ ఎంపీటీసీ తుమ్మల వెంకటరెడ్డి ఉపసర్పంచి బాలరాజుమాట్లాడుతూ ప్రజా పాలనలో అభయాస్తమ ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా ప్రజలకు అన్ని రకాలుగా సదుపాయాలు అందుబాటులో ఉంచినామని లబ్ధిదారులు ఆరో తారీకు వరకు నిదానంగా దరఖాస్తు చేసుకోవచ్చని తొందరపాటు వలన దరఖాస్తు తప్పుగా చేసుకోవద్దని అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని నిజమైన అర్హులకు తప్పకుండా ఈ ఆరు గ్యారెంటీ పథకాలు వస్తాయని మాట్లాడినారు.



సీ కే న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం 6 గ్యారంటీ పథకాలకు గ్రామంలోని ప్రజలు దరఖాస్తులో పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామ సర్పంచ్ తుమ్మల పద్మమ్మ ఎంపీటీసీ తుమ్మల వెంకటరెడ్డి ఉపసర్పంచి బాలరాజుమాట్లాడుతూ ప్రజా పాలనలో అభయాస్తమ ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా ప్రజలకు అన్ని రకాలుగా సదుపాయాలు అందుబాటులో ఉంచినామని లబ్ధిదారులు ఆరో తారీకు వరకు నిదానంగా దరఖాస్తు చేసుకోవచ్చని తొందరపాటు వలన దరఖాస్తు తప్పుగా చేసుకోవద్దని అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని నిజమైన అర్హులకు తప్పకుండా ఈ ఆరు గ్యారెంటీ పథకాలు వస్తాయని మాట్లాడినారు.



# ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును ప్రారంభించిన మంత్రి తుమ్మల

- బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నమస్కారం చేసి బాధ్యతను స్వీకరించిన ఎమ్మెల్యే మట్ట.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును బుధవారం నాడు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ దయానంద్ విజయకుమార్ లతో కలిసి వేదమంత్రాలతో ఘనంగా క్యాంప్ ఆఫీసును ప్రారంభించడం జరిగింది. ఈ తరుణంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి క్యాంపు కార్యాలయంలో ఉన్న డాక్టర్ బి ఆర్అంబేద్కర్ చిత్రపటానికి నమస్కారం చేసి తమ భాద్యతలు స్వీకరించినరు. అనంతరం సర్వమత ప్రార్థనలో మట్టా దంపతులు పాల్గొని క్యాంప్ ఆఫీసుకు వచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను అభిమానులను పేరుపేరునా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు టిడిపి శ్రేణులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు పలువురుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి గడపకు అభయా హస్తం గ్యారెంటీలను చేరావేస్తాం..... ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 03 :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభయా హస్తం గ్యారెంటీలను ప్రతి గడపకు చేర్చలనే లక్ష్యంతో ఈ ప్రజాపాలన గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య బుధవారం రోజు తుర్కపల్లి మండలం గంధమల్ల,వీరారెడ్డిపల్లి,గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు.ముందుగా అభయా హస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తుల సేకరించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీవాణి,ఎంపీటీసీ కనుగంటి శ్రీనివాస్,అధికారులు జడ్పి సీఈఓ కృష్ణ రెడ్డి ,స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ సుందర్,ఎంపీడీఓ ఉమాదేవి,గ్రామ వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జె పి ఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ




సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాధావత్ హోథిరాం నాయక్:వైరా నియోజకవర్గంలోని జెపిఆర్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్త మేడేపల్లి గ్రామం నందు దుప్పట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సర పండుగను పురస్కరించుకొని ఏనుకూరు మండలం కొత్త మేడేపల్లి గ్రామంలో జెపిఆర్ ఫౌండేషన్ ట్రస్టు ద్వారా ఇడుపుల రాజు ఆధ్వర్యంలో 100 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మాట్లాడుతూ, ఇటీవల చలి తీవ్రత బాగా పెరిగిన దృష్ట్యా నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశామన్నారు. జెపిఆర్ ఫౌండేషన్ ట్రస్టు ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో దరావత్ జై రామ్ , కల్తి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## దీపా దాస్ మున్షీ ని మర్యాద పూర్వకంగా కలిసిన "మంత్రి జూపల్లి"



- రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ హోటల్ లో దీపా దాస్ మున్షీ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం ఆయన శాలువాతో సత్కరించారు మంత్రి జూపల్లి తో పాటుగా కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి , బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు

## అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి....

- ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య...

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 03:అభయ హస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు.బుధవారం నాడు రాజపేట మండలం రేణికుంట గ్రామంలో నిర్వహించబడిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇది అందరి ప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీల దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించేందుకు జిల్లా, మండల యంత్రాంగం మొత్తం ప్రజల మధ్యకే వచ్చిందని అన్నారు.ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే అందించి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో గుర్తించబడిన కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్య చికిత్స కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 5 లక్షలను పది లక్షలకు పెంచడం జరిగిందని తెలిపారు.మిగతా పథకాలు అమలు చేయడానికి మీరు ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మీరు చెప్పిన విధంగా ఇంటింటికి వస్తాయని,ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని, తెలంగాణ సంపద అట్టడుగు వర్గాలకు అందించేందుకు ప్రజాపాలన చేపట్టడం జరిగిందని, ప్రభుత్వ ఫలాలు అందరికి అందుతాయని



అన్నారు. రేణికుంట గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, రోడ్లను అభివృద్ధి పరుస్తామని, ఆర్.టి.సి బస్సులను గ్రామాలకు పునరుద్ధరించడం జరుగుతుందని, ఆలేరు నుండి బస్సులు వచ్చేలా చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్.కృష్ణారెడ్డి అభయహస్తం క్రింద ఆరు గ్యారెంటీ పథకాలను,దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరిస్తూ, గ్రామంలో 6 వ తేదీ వరకు కూడా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డు లేకపోయినా కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని, స్వీకరించిన దరఖాస్తులను క్రోడీకరించి కంప్యూటరీకరణ చేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో తొలుత మండల స్పెషల్ ఆఫీసర్ పద్మావతి ప్రజాపాలన ముఖ్య ఉద్దేశ్యం, ఆరు గ్యారెంటీలపై ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు.ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపిపి బాలమణి, జడ్.పి.టి.సి. గోపాలరావు,టీము లీడర్ దామోదర్,సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపిటిసి మౌనిక, ఉప సర్పంచ్ శేఖర్రెడ్డి, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు..

## సావిత్రిబాయి పూలే జయంతి

పలమనేరు జనవరి 3 సి కె న్యూస్ :
మహిళల తేజోమూర్తి, మహిళల లో అక్షరాలతో అత్మ విశ్వాసం నింపిన చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే.

ఈ రోజు పలమనేరు %దీ.జ%. సంఘం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ లో జరిగిన 193 వ సావిత్రి భాయి పూలే జయంతి లో పలమనేరు నియోజకవర్గం లో తమ వృత్తిలో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తున్న 15 మంది మహిళా ఉపాధ్యాయినులను సత్కరించడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. శ్రీమతి శారద గారు మాట్లాడుతూ మహిళా స్వేచ్ఛ, సమానత్వాలకు చిహ్నం, గురువుకు నిజమైన నిదర్శనం, సామజికోద్యమానికి పునాది, బాలికల విద్య, స్త్రీలు, బడుగుల కోసం జీవితాన్ని ఫణం గా పెట్టిన ఆదర్శమూర్తి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు.
%వీదీజ% రాష్ట్ర అధ్యక్షులు పూసల రవి మాట్లాడుతూ పీడిత జాతుల విముక్తి ప్రదాత, ఆధునిక భారతదేశ చరిత్ర లో కుల వ్యవస్థను సమగ్రంగా విశ్లేషించి, బడుగు బలహీనవర్గాలకు పాఠాలు చెప్పిన తొలి ఉపాధ్యాయురాలు , స్త్రీ ఇంటి నుండి బయటకు రాకుండా అగ్రవర్ణాల ఆధిపత్యం ఉండే వ్యవస్థ ఉన్న కాలం లోనే మహిళల కోసం ప్రత్యేక విద్యా సంస్థలు నెలకొల్పిన తొలి సామాజిక విప్లవకారిణి ,




మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు.

సత్కారం పొందినవారు: ప్రసన్న లక్ష్మి , %+%.కళావతి,%=%. రమ, లీలా మాధవి, సంగీత, %ణ%. రమా రాణి,%ూ%. కవిత, వరలక్ష్మి, అన్నపూర్ణ, %+%. సుమిత్ర, విజయ, యమున, శిరీష, సుజాత లను సన్మానించారు.
ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఉపాధ్యాయులు వీరభద్ర గౌడు, పాపయ్య,ఉపాధ్యాయులు మునెప్ప మొదలియార్,గిరిధరమూర్తి, సుదర్శనాచారి, గురుమూర్తి,కుమార్,భాస్కర్, లక్ష్మి నారాయణ, శంకర్, హరి,షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో గ్రామ సభ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.అర్హులు అందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు వర్తిస్తాయి.

సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 3.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో అభయ హస్తం 6 గ్యారంటీ పథకాలకు గ్రామంలోని ప్రజలు దరఖాస్తులో పాల్గొన్నారు. స్పెషల్ ఆఫీసర్ మరియు గ్రామ సర్పంచ్ తుమ్మల పద్మమ్మ ఎంపీటీసీ తుమ్మల వెంకటరెడ్డి ఉపసర్పంచి బాలరాజుమాట్లాడుతూ ప్రజా పాలనలో అభయాస్తమ ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు చేసుకునేందుకు





వీలుగా ప్రజలకు అన్ని రకాలుగా సదుపాయాలు అందుబాటులో ఉంచినామని లబ్ధిదారులు ఆరో తారీకు వరకు నిదానంగా దరఖాస్తు చేసుకోవచ్చని తొందరపాటు వలన దరఖాస్తు తప్పుగా చేసుకోవద్దని అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని నిజమైన అర్హులకు తప్పకుండా ఈ ఆరు గ్యారెంటీ పథకాలు వస్తాయని మాట్లాడినారు.

## చదువుల తల్లి సావిత్రి భాయ్ పూలే - ఐద్వా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ 193 వ జయంతి 17 వ జోన్ ఆధ్వర్యంలో జరిగింది . సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సీనియర్ నాయకురాలు ఎం ఝాన్సీ పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు నాదెళ్ల లీలావతి, ఐద్వా టౌన్ కార్యదర్శి డి సీత లక్ష్మి గార్లు మాట్లాడుతూ పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహిళ ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు. విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం సావిత్రిబాయి పూలే స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి గొప్ప రచయిత్రి, మంచి వక్త కులం పితృ స్వామ్యంపై కలం యుద్ధం నడిపిన కవిత్రి. ఇక వయసులోనే తన సౌఖ్యాలను వదులుకొని శూద్రులను ,దళితులకు పాఠశాలలు నడిపిన గొప్ప వనిత ఆమె తన భర్తకు తోడునీడగా నడవటం మాత్రమే కాక స్వయంగానే ఆమె సామాజిక విప్లవ మాతృమూర్తి ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ గొప్ప సృజన శీలగ స్ఫూర్తిదాయనిగా ఎదిగిన నాయకురాలు. ఆమె సాగించిన కృషి ముందు కులం ,వర్గం ,లింగ ,వివక్షత వంటి శక్తులన్నీ తలవంచక తప్పదు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు టౌన్ కమిటీ సభ్యులు కే రమణ, ఎస్ కే చోటమ్మ, జి నాగలక్ష్మి, ఐద్వా ఆఫీస్ బేరర్ జి రాధా ,కనక శ్రీ ,సిహెచ్ హైమావతి, బేగం ,గుర్రం సత్యవతి , అశ్విత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ప్రజా పాలనలో ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 3. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో ప్రజా పాలన లొ 6 గ్యారంటీ పథకాలకు దరఖాస్తుల ప్రారంభోత్సవానికి . గ్రామ సర్పంచి చిట్టేడి జయమ్మ. జెడ్పిటిసి









వాకిటి పద్మా అనంత్ రెడ్డి. స్పెషల్ ఆఫీసర్ పాల్గొని మాట్లాడుతూ దరఖాస్తు దారులు ఆరో తారీకు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ ఆరు గ్యారెంటీ పథకాలు వస్తాయని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మండల అధికారులు జిల్లా అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే: కరస్పాండెంట్ సంజీత్ కుమార్



**శంకర్‌పల్లి సి కె న్యూస్ జనవరి :** భారతదేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని శంకర్‌పల్లి పట్టణంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ కరెస్పడెంట్ సంజీత్ కుమార్ అన్నారు. బుధవారం సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ మాట్లాడుతూ అంతులేని వివక్షలను ఎదుర్కొంటూ ఆడపిల్లల చదువుల కోసం పోరాడిన మహానుభావురాలు సావిత్రిబాయి పూలే. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే. సమాజంలో ఎదురవుతున్న అవమానాలను సైతం లెక్కచేయకుండా మహిళలతో పాటు బడుగు బలహీనవర్గాల కోసం పోరాటం చేశారు. మహిళా సేవామండల్ ను స్థాపించి మహిళలను చైతన్య పరిచారు. వితంతువులకు వివాహాలు చేసేవారు. వారి కాళ్లమీద వారు నిలబడేలా చేసేవారు.ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకొనేందుకు ఆమె స్కూల్ ప్రారంభించారు. ఆమె విప్లవ ప్రసంగాలు ఆనాటి మహిళల్లో ఎందరికో స్ఫూర్తిని కలిగించాయని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాద్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా "సావిత్రిబాయి పూలే" జయంతి వేడుకలు

- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హనుమంతు





**సీ కే న్యూస్ ప్రతినిధి,పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల కేంద్రంలో స్థానిక గ్రంథాలయం దగ్గర మరియు జటప్రోలు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ముందు సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హనుమంతు మాట్లాడుతూ స్త్రీల విద్య కోసం సమానత్వం కోసం సతీసాగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహనీయురాలని ఆయన అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వము మతోన్మాద విధానాలను అనుసరిస్తూ కుల వివక్షతను రూపుమాపకుండా కులాల మధ్య అంతరాలను పెంచి పోషిస్తూ ఉంది అనీ ఆయన అన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు . ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని నిర్వీర్యం చేస్తూ వాటిలో రిజర్వేషన్స్ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రైవేట్ రంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే ఆశయాల కోసము విద్యార్థులు ,మేధావులను ,ప్రగతిల శక్తులతో కలిపి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సులిగిరి శ్రీనివాసులు,బండారు శ్రీనివాసులు లక్ష్మయ్య , బాలస్వామి కృష్ణయ్య , తరుణ్ గోపాల్ భాను ప్రసాద్ కురుమయ్య భీముడు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు

## జూలూరుపాడు ప్రజాపాలన సభ లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాతిరామ్ నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో పర్యటన కార్యక్రమంలో ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీల పత్రం స్వీకరణ జూలూరుపాడు ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ.మాలోత్ రామదాసు నాయక్ సోని అమ్మ ఇచ్చిన 6 పథకాలు ప్రతి ఇంటికి ప్రతి గ్రామానికి అందాలని ప్రభుత్వ అధికారులను ప్రతి గ్రామానికి పంపించు ప్రతి ఒక్కరి సమస్యను తెలుసుకొని ఆ సమస్యలను వంద రోజుల్లో తీరుస్తామని హామీ ఇచ్చింది కావున అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలు 100రోజుల్లో శ్రీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తామన్నారు జూలూరుపాడు సొసైటీ చైర్మన్ లీల వెంకట్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ మంగి లాల్ సర్పంచ్ వెంకన్నపాలెం ఎంపిటిసి మధుసూదన్ రావు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు





- వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల
- వేలాదిగా తరలివచ్చిన అభిమానులు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన 150 కేజీల కేక్

**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మాధురి ఫంక్షన్ హాల్ లో వేలాది మంది అభిమానులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల తో కలిసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం జరిగింది.

ఈ పుట్టినరోజు వేడుకలలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పాల్గొని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి,మట్టా దయానంద్ దంపతులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి వేలాది అభిమానులు ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పట్టణ రహదారిలో ఘనంగా బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు.

అనంతరం మట్టా దంపతులతో కలిసి 150 కేజీల కేక్ను కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు సిపిఐ నాయకులు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్.




**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక 13 వ వార్డు జోహార్ నగర్ లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఆకస్మితంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ విచ్చేసి ప్రజా పాలన కార్యక్రమం సవ్యంగా జరుగుతుందో లేదో ప్రజలకి అధికారులు పథకాల దరఖాస్తు వివరాల గురించి తెలియజేస్తున్నారో లేదు అని పరిశీలించి దానికి సంబంధించిన అధికారులకు తగిన సూచనలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోసం పూడి మహేష్ కమిషనర్ సుజాత ,ఎమ్మార్వో, తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాదావత్ వారి వివాహ మహోత్సవానికి హాజరైన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం దండుమిట్ట తండా గ్రామ వాస్తవ్యులు బాదావత్ భువనేశ్వరి -చంటి గార్ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ మహోత్సవానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మరియు జూలూరుపాడు మండలం సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి లి లిరాష్ట్ర మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు మాలోత్ మంగీలాల్ వేల్పుల నరసింహారావు పాపకొల్లు ఎంపీటీసీ స్వాతి దుద్దుకూరి సుమంత్ నర్వనేని పుల్లారావు చిట్టిబాబు కృష్ణయ్య గారు, గాదె కృష్ణయ్య గారు, బానోత్ హతిరం చింత జగన్నాథం , అల్లడి లింగారావు అల్లడి నరసింహారావు %వాదీజ% జిల్లా అధ్యక్షులు, బానోత్ జగన్ బానోత్ ధర్మ, పోతురాజు నాగరాజు, కళ్యాణపు నరేష్ దుద్దుకూరి నరసింహారావు సాయిల కృష్ణయ్య సిరిపురపు కృష్ణయ్య రామ్



శెట్టి రాంబాబు, రామ్ శెట్టి నాగేశ్వరావు నాగరాజు, సెల్వ రాజు, మంద సురేషు, చీమకుర్తి నరేష్ గూగుల్ బాలాజీ, రఘు, మరియాల కిరణ్ కుమార్, గుగులోత్ రాంబాబు గుగులోత్ మోహన్, గుగులోత్ శ్రీను, గుగులోత్ భాస్కర్, లేళ్ల గోపాల్ రెడ్డి, నున్న కృష్ణయ్య, రామారావు అనగంటి లక్ష్మీ గారు, మంజుల , పూర్ణ కంటే నాగేశ్వరావు , జ్యోతి గారు, సుమలత , ప్రియాంక సూర్యదేవర కోటేశ్వరావు పోతురాజు సుదర్శనం, మంద కృష్ణ, మాదుగుల నాగరాజు, చిలుకూరి కృష్ణయ్య గతదితరులు పాల్గొన్నారు

## ఏ ఐ ఎల్ యూ పాకెట్ కేలండర్ ను ఆవిష్కరించి న్యాయవాదులు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో బుదవారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఏ ఐ ఎల్ యూ ముద్రించిన పాకెట్ కేలండర్ ను ఆవిష్కరించి న్యాయవాదులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, సీనియర్ న్యాయవాదులు వీ. సురేష్ బాబు, ఆర్. వెంకట రత్నం, కటకం పుల్లయ్య, వై.ఉదయ భాస్కర్, వీ. పురుషోత్తం రావు, వై. బాబు రావు, జీవికే మనోహర్, జలసూత్రం శివరామ్ ప్రసాద్, అనుబ్రోలు రాంప్రసాద్ రావు, ఐలు జిల్లా నాయకులు కిలారు పురుషోత్తం రావు, గడదేసి కాంతయ్య, ఆరకాల రవి కుమార్, పిట్టల రామా రావు, దేవదాస్, అంబటి రమేష్, నర్సింహాచారి, తెల్లబోయిన రమేష్,ఐ. రవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు...

## సారపాక లో కొనసాగుతున్న గ్రామసభ.....

**పర్యవేక్షిస్తున్న మిత్రపక్షాల నాయకులు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,**

బూర్గంపాడు మండలం సారపాక చర్చి స్కూల్ నందు నిర్వహించిన ప్రజాపాలన అభయహస్తం 6 ఆరు గ్యారెంటీల గ్రామసభలో దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, జిల్లా నాయకులు చల్లా వెంకట్ నారాయణ, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంగువ రమేష్ , టిడిపి మండల నాయకులు కాకర్ల సత్యనారాయణ , సిపిఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు (లడ్డ) , జహూర్ , మండల మహిళా అధ్యక్షురాలు రేణుక , కామేశ్వరి చౌదరి , నాగిరెడ్డి , యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జూలూరుపాడు మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి వినతి పత్రం



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం అఖిల భారత యువజన సమైక్య మండల సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో 40 వేల పాపులేషన్ ఉన్న ప్రాంతం పబ్లిక్ టాయిలెట్స్ బస్సు షెల్టర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని గతంలో స్థానిక ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు తెలియజేసిన సమస్య పరిష్కారం కాలేదని ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని వారు ఆయనను కోరారు స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కచ్చితంగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు పగడాల అఖిల్ ఎస్కే చాంద్ బాషా పవన్ కొండా వీరయ్య శశి వంశీ సాయికుమార్ చింటూ అఖిల్ తదితరులు పాల్గొన్నారు

## సాయి ఎక్సలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి నవోదయ గ్రాండ్ టెస్ట్



**సీకే న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గం బాధావత్ హాథిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో సాయి ఎక్సలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ (కేపి) విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కేరాఫ్ అడ్రస్ గా సాయి ఎక్సలెంట్ స్కూల్ పని చేస్తుంది. ఈ క్రమంలో సాయి ఎక్సలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ కేపీ విలేఖరుల సమావేశంలో బుధవారం నవోదయ మోడల్ పరీక్షకు సంబంధించిన పత్రికా ప్రకటన తెలియజేశారు. గత పదిహేను సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నవోదయ గురుకులం లో సీట్లు సాధిస్తున్న సాయి ఎక్సలెంట్ స్కూల్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కూడా 2023-2024 సంవత్సరంలో జరగబోయే నవోదయ మెయిన్ పరీక్ష రాయబోవు విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించుటకు ఈ నవోదయ టాలెంట్ మోడల్ పరీక్షను జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ స్కూల్ నవోదయ కోచింగ్ వారు ఈనెల 07-01-2024 (ఆదివారం) ఉదయం 10:00 గం లకు జూలూరుపాడు సాయి ఎక్సలెంట్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు సాయి ఎక్సలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్ (కేపి) ఒక ప్రకటనలో తెలియజేశారు. మెంటల్ ఎబిలిటీ, మాథ్స్, లాంగ్వేజ్ పై ఈ మోడల్ పరీక్ష ఉంటుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని 5వ తరగతి చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్కూల్, ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని తెలియజేసారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు కన్సలేషన్ బహుమతులు అందజేస్తారు. నవోదయ మోడల్ టాలెంట్ పరీక్ష రాయబోవు విద్యార్థులు ఒక్కరోజు ముందుగా తమ పేర్లను సాయి ఎక్సలెంట్ స్కూల్ నందు నమోదు చేసుకోగలరు. పూర్తి వివరాలకు సంప్రదించగలరు: సాయి ఎక్సలెంట్ స్కూల్ జూలూరుపాడు సెల్: 9441700094

# జూలూరుపాడు ఉప మార్కెట్ని మార్కెట్ చేయాలి

● మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్:**తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు కి మర్యాదపూర్వకంగా కలిసి జూలూరుపాడు మండలంలో ఉన్నటువంటి ఉప మార్కెట్ కి జూలూరుపాడు మండలానికి శాశ్విత మార్కెట్ చేయాలని వైర నియోజవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫ్యాక్స్ చైర్మన్ %ూ%. వెంకట్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రి వర్యులు అయినటువంటి తుమ్మల నాగేశ్వరావు ని కోరడం జరిగింది. జూలూరుపాడు మార్కెట్ ఏర్పాటు చేసే దిశగా ఆయన సానుకూలంగా స్పందించారు

ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు బొర్రా రాజశేఖర్ జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగీలాల్ నాయక్ వెంకన్న పాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి పట్టణంలోని అలింపుర సర్వేనెంబర్ 963 లోని వక్ఫ్ భూమిని కబ్జాలు కాకుండా కాపాడాలి

● ఎండి జహంగీర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత) జనవరి 03 :**బుధవారం రోజున ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని భారత్ టాకీస్ ఎదురుగా ఉన్న 963 సర్వే నెంబర్లో ఉన్నవక్ఫ్ భూమిని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యండి జహంగీర్ గారు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి కోట్లాది రూపాయల విలువ గల వక్ఫ్ భూములు అన్యాక్రాంతం అయిపోతున్నాయని వాటిని కాపాడడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్య వహిస్తున్నారని అన్నారు 963 సర్వే నెంబర్లను భూమిని సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని ఈ భూమిని పట్టణంలోని మైనార్టీలో సమిష్టి అవసరాల కోసం ఉపయోగించాలని అలా కాకుండా అధికారులు నిర్లక్ష్యం వలన రాజకీయ పలుకుబడి కలిగిన ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి వెళ్తుందని దీనివల్ల వందల సంవత్సరాలనుండి మైనార్టీల ఆస్తి కరిగిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రాంతంలో ఉన్న వక్ఫ్ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ గౌరవ అధ్యక్షులు ఎండి లతీఫ్ ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఎండి పాషా జిల్లా నాయకులు ముక్తార్ హుస్సేన్ ఎండి యూసుఫ్ సయ్యద్ ఉమర్ ఎండి అఫాన్ అబ్దుల్ హైదర్ తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు





**సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్, జనవరి,3:** సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను సత్తుపల్లిలోని మాధురి పంక్షన్ హాల్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. నాయకులు ఆయనకు జన్మదిన, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, మారెళ్ళ మల్లికార్జునరావు, యల్లంకి వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్), మీర్జా మైబు, గోవిందు సురేష్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు

# దేశంలో అగ్రగామి సంస్థగా సింగరేణిని నిలుపుతాం.

● రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని కొత్త గనులు.. సంక్షేమం విస్తరణ.
● తన నియామకంపై రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
● సింగరేణి సీ ఎం డీ ఎన్.బలరామ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 3,**
తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థకు ఛైర్మన్ మరియు ఎండీగా తనను నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ బుధవారం సింగరేణి భవన్ లో అధికారిక బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశం మేరకు సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోనూ దేశంలో అగ్రగామి సంస్థగా నిలపడానికి కృషి చేస్తామని, కొత్త గనులను ప్రారంభించు కోవడంతో పాటు థర్మల్, సోలార్ విద్యుత్ ను మరింత విస్తరింపజేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలన్నింటికీ గరిష్ట విద్యుత్ వినియోగం ఉన్న సమయంలో కూడా ఏ మాత్రం బొగ్గు కొరత లేకుండా సరఫరా చేయడానికి సంసిద్ధమై ఉన్నామని తెలిపారు.
రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక దిశా నిర్దేశం మేరకు కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేయనున్నామని, అలాగే రక్షణ పట్ల మరింత శ్రద్ధ వహిస్తూ ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకోనున్నామని బలరామ్ తెలిపారు.
సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు సమీప గ్రామాల అభివృద్ధిని కూడా ప్రాధాన్యత గల అంశంగా పరిగణిస్తూ సామాజిక బాధ్యత కార్యక్రమాలను విస్తృత పరచనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే గుర్తించి ఖాళీ లను భర్తీ చేస్తామన్నారు.
సింగరేణి ఈ ఏడాదికి నిర్దేశించుకున్న 700 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించాలంటే ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు యాజమాన్యానికి సహకరించాలని కోరారు. బలరామ్కు అభినందనల వెల్లువ...
బుధవారం సింగరేణి భవన్ లో ఛైర్మన్ మరియు ఎండీగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.బలరామ్ కు అభినందలు వెల్లువెత్తాయి. సింగరేణి మాజీ డైరెక్టర్(ఫైనాన్స్, పర్సనల్ ) పవిత్రన్ కుమార్, ఐఆర్ఎస్, ఉత్తరప్రదేశ్ క్యాడర్ అధికారి శ్రీనివాస్, సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ ఛైర్మన్ మరియు కోలిండియా డైరెక్టర్ టెక్నికల్ బి.వీరారెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎన్.వి.కె.శ్రీనివాస్(ఆపరేషన్స్), జి.వెంకటేశ్వరరెడ్డి (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం సేఫ్టీ గురవయ్య, సింగరేణి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.వి.రాజశేఖరరావు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు అభినందలు తెలియజేశారు.

# సావిత్రిబాయి పూలే జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలి.

● బోయ రాములు జిల్లా అధ్యక్షులు



**సీకే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జనవరి 3:**చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కోశాధికారి దుబ్బాక యాదయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి రోజును జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహించాలని ప్రభుత్వాలను కోరారు.సావిత్రిబాయి పూలే కుల మతాలకతీతంగా బాలికల విద్యా కోసం జ్యోతిరావు పూలే సహకారంతో పాఠశాలను స్థాపించి వారి విద్యాభివృద్ధికి కృషి చేసినారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుబ్బాక యాదయ్య, మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊదరి శ్యామ్,నాయకులు సుక్క అర్జున్ అర్జున్,మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ చౌటుప్పల్ మండలం కన్వీనర్ ఆరుట్ల లింగస్వామి, వెంకటయ్య,నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.

# అధికారులను ప్రజల వద్దకు తీసుకురావడమే ప్రజాపాలన


పంతంగి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జనవరి 3:** అధికారులను ప్రజల వద్దకు తీసుకురావడమే ప్రజాపాలన ప్రభుత్వమని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి గెలిచిన 48 గంటల్లోనే ఆరు గ్యారంటీలను ప్రారంభించారని చౌటుప్పల్ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో సర్పంచ్ బాతరాజు సత్యం అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాల ప్రజాపాలన కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పు భద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశారని, అందులో భాగంగా ప్రస్తుతం ఆరు గ్యారెంటీల దరఖాస్తుల కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులే ప్రజలకు వద్దకు వచ్చే విధంగా ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టారని ఆయన తెలిపారు. ప్రతిఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు అధైర్య పడద్దని, ఆందోళన చెందవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాతరాజు సత్యం, ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ, ఉప సర్పంచ్ బోయ లింగస్వామి, ఎమ్మార్వో హరికృష్ణ, అగ్రికల్చర్ ఆఫీసర్ ముత్యాల నాగరాజు, ఏఈ ఏ సత్యనారాయణ, ఆర్ఐ సుధాకర్ రావు, ఎస్సై యాదగిరి, పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, గ్రామపంచాయతీ పాలకవర్గం, కో ఆప్షన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అభయ హస్తం - ప్రజా పాలన దరఖాస్తుదారులను కలసి వివరాలు తెలుసుకున్న బిజెపి నాయకులు..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 3,**
భద్రాచలం పట్టణంలో ప్రజా పాలన దరఖాస్తు లబ్దిదారులను బిజెపి నాయకులు అయ్యప్ప దేవాలయం మరియు ఎంఆర్ఓ ఆఫీస్ వద్ద కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులో తెల్లరేషన్ కార్డు జిరాక్స్ , ఆధార్ కార్డు జిరాక్స్ జతపర్చమన్నారు.
ఈ సందర్భంగా దరఖాస్తుదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు దరఖాస్తు పెట్టినా రేషన్ కార్డులు ఇవ్వలేదని, వృద్ధాప్య పించన్లు, వితంతు పింఛన్లు ఇవ్వలేదు అన్నారు. అద్దెకి ఉన్న వారికి స్వంత ఇంటి స్థలం విషయం కూడా ప్రస్తావించారు
మీరు పనులు మానుకుని దరఖాస్తులు పెడుతున్నారు. మీరు పెట్టిన దరఖాస్తులకు సమాధానం రాకపోతే అప్పుడు మాట్లాడుతాం అని బీజేపీ నాయకులు చేపరు.



ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు, భద్రాచలం మండల అధ్యక్షులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఓబీసీ మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన

చంద్రుగొండ ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి



**సి కె న్యూస్ ప్రతినిధి వైరా నియోజకవర్గ బాదావత్ హాతిరాం నాయక్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లోని జూలూరుపాడు గ్రామం నందు ప్రజా పాలనలో పాల్గొన్న వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే కి మర్యాదపూర్వకంగా కలిసిన ఐసిడిఎస్ చంద్రుగొండ ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి కొమ్ముగూడెం సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మి జూలూరుపాడు వన్ సెంటర్ టీచర్ నేల జూలూరుపాడు టూ సెంటర్ టీచర్ విజయలక్ష్మి జూలూరుపాడు త్రి సెంటర్ టీచర్ బాధావత్సుభద్ర ఐ సి డి ఎస్ తరఫున వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్రాందాస్ నాయక్ కి పుష్ప కుచ్చాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు

# దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో తల్లాడలో మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు



**సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్, జనవరి,3:**కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషితో తల్లాడ మేజర్ పంచాయతీని అభివృద్ధి చేస్తానని తెలిపారు. దయానంద్ ఇలాంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి మూకర ప్రసాద్, కొమ్మినేని వెంకటేశ్వరరావు, తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, పోట్టేటి బ్రహ్మరెడ్డి, మొక్క బసవయ్య, అనుమోలు కృష్ణ, అప్పారావు, వెమిశెట్టి నాగన్న, బొడ్డు రామ్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన.కార్యక్రమం పాల్గొన్న ఎంపీడీవో

**సీకే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 03**
మెదక్ జిల్లా చేగుంట మండలంలో తెలంగాణ ముఖ్యమంత్రి అదేశనుశారం నేడు నడిమితండా గ్రామ పంచాయతి లో ప్రజాపాలన గ్రామ సభ ను నిర్వహించడం జరిగింది. ఈ యొక్క గ్రామ సభ లో ప్రజల నుండి ప్రజా పాలన ధరఖాస్తు పారం ను తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగుంట ఎంపిడివో ఆనంద్ మేరీ, నడిమి తండా గ్రామ సర్పంచ్ స్వాతి శ్రీనివాస్, ఎంపిటిసి హెూలియ నాయక్,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతి కార్య దర్శి, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**డా. బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్. ఈ మేరకు రేవంత్ రెడ్డి శ్రీకాంత్ యాదవ్ ను ఆప్యాంగా పలకరించి పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తలపెట్టిన 6 గ్యారెంటీ పథకాలకు అర్హులైన ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవాలని ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందజేయడంలో కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చినట్లు శ్రీకాంత్ యాదవ్ మీడియా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కన్నె మైన రాజు యాదవ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు

## పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ప్రజాపాలన 6 గ్యారెంటీలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 3:**అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో అభయ హస్తం 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఆరోగ్యశ్రీ, 10 లక్షల బీమా పథకాలను అమలు చేసిందన్నారు. మేనిఫెస్టోలోని 6 గ్యారంటీల పథకానికి అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు ఫారానికి సంబంధిత జిరాక్స్ పత్రాలను జత చేసి అధికారులకు అందజేసి లబ్ధి పొందాలని సూచించారు. అనంతరం ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం, ఎంపీటీసీ బోయ ఇందిరా ,ఉప సర్పంచ్ బోయ లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ బోయ అంబేద్కర్,అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి రాజు, గ్రామ పంచాయతీ పాలక వర్గం,తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లి చేరుకున్న అయోధ్యరామయ్య అక్షింతలు




**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)జనవరి 3:**అయోధ్య రామమందిరం నుంచి108 రోజులు పూజ లందుకున్న శ్రీరాముడి అక్షింతలు చౌటుప్పల పట్టణంలో తంగడిపల్లి ఇంద్రపాల ముత్యాలమ్మ గుడి సన్నిధిలో బుధవారం కొలువుదీరడం జరిగింది. అక్కడినుండి శ్రీరాముడు అక్షింతలు తీసుకొని ర్యాలీగా బయలుదేరారు.ప్రతి ఇంటికి శ్రీరాముల వారి అక్షింతలు పంచడం జరిగినది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆలే నాగరాజు,నాయకులు ఉబ్బు వెంకటయ్య, అంతటి బాలరాజు,ఇంద్రపాలెం ముత్యాలమ్మ గుడి చైర్మన్ రావుల స్వామి, వైస్ చైర్మన్ శామకూర యాదయ్య, కొండూరి వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, బాలగోని వెంకటేశం, బత్తుల లింగస్వామి,ఆలె చిరంజీవి,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రజాపాలన కార్యక్రమం

### డబీల్ పూర్ ప్రజా పాలన కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**మేడ్చల్ మండలం దబిల్ పూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం జరుగుతున్న తీరుతెన్నులను బిమేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, జిల్లా పరిషత్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి బి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి మరియు మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. మండల పరిషత్తు అధికారి ,మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు, గ్రామ సర్పంచులను వివరాలు అడిగి తెలుసుకుని, ప్రతి పేదవానికి 6 గ్యారెంటీలు అమలు కావాలని,గత పదేళ్ళుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, పెన్షన్లు,ఇళ్ళను కూడా మంజూరు చేయలేదని, ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారంలోకి తీసుకువచ్చారని, వారి సంక్షేమమే ధ్యేయంగా,6 గ్యారెంటీల అమలే లక్ష్యంగా



కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో హరి వర్ధన్ రెడ్డి తో పాటు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ యంపీటిసి, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పంతంగిలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ



- అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి
- సర్పంచ్ భాతరాజు సత్యం

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్ )జనవరి 3:**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకానికి అర్హులైన లబ్ధిదారులు జనవరి 6 లోపు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని పంతంగి గ్రామ సర్పంచ్ భాతరాజు సత్యం కోరారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని పంతంగి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ప్రజాపాలన కార్యక్రమం గ్రామ సర్పంచ్ బాతురాజు సత్యం అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరై దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరికృష్ణ, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీ బోయ ఇందిరా సంజీవ, ఉపసర్పంచ్ బోయ లింగస్వామి, ఆర్ ఐ సుధాకర్ రావు, ఎస్ఐ యాదగిరి, పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కో ఆప్షన్ మెంబెర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మండల్ లో

**సికె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 03**

చేగుంట మండల్ ఉల్లితిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కమ్మరి వెంకటేశ్వర్, భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతివేడుకల. సందర్భంగా మండలం లో ఉన్న ఆదర్శ ఉపాధ్యాయనీయులకు, మరియు తెలంగాణ ఉద్యమకారులకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఓబీసీ సమైక్య మరియు ఆల్ ఇండియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు తెలంగాణ ఆల్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కార్యదర్శి కలసి ఉపాధ్యాయినీలకు, తెలంగాణ ఉద్యమ కార్యములకు, నేడు సన్మానించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులు మంత్రివర్యులు సీతక్క, భారతీయ ఓబీసీ సమైక్య అధ్యక్షుడు బిఎస్ రాములు, ఆల్ ఇండియా వర్కింగ్ జాతీయ అధ్యక్షుడు కోటేశ్వరరావు, తెలంగాణ హోల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్ వెంకటేశ్వర్, మరియు సి ఓ లు పాల్గొని వారికి సత్కారాలు చేయడం జరిగింది తాను మాట్లాడుతూ





అందరూ జర్నలిస్టులు రాబోయే రోజుల్లో ప్రతి జర్నలిస్టు ఉత్తమ జర్నలిస్టుగా తీర్చిదిద్దాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు,

## నెహ్రూ కప్ క్రికెట్ పోటీల్లో పాల్వంచ ఖమ్మం జట్లు గెలుపు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,**భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్లో బుధవారం నాడు జరిగిన మ్యాచ్లో చేజింగ్ లెవెన్ పాల్వంచ జట్టు, మాస్టర్స్ లెవెన్ ఖమ్మం జట్టు గెలుపొందాయి. మ్యాచ్లో చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేశారు. ఈ చెట్టులోని రాజు 42 బంతుల్లో 55 పరుగులు, కార్తీక్ 28 బంతుల్లో 25 పరుగులు చేశారు. 152 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భద్రాచలం క్రికెట్ అసోసియేషన్ (బీ సి ఏ) జట్టు 19.4 ఓవర్లు ఆడి 125 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. బి సి ఏ జట్టులోని లలిత్ సుకుమార్ (లల్లూ)23 బంతుల్లో 27 పరుగులు చేసాడు. చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టులోని ప్రవీణ్ కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని ప్రముఖ డాక్టర్ రవిచంద్ర, పట్టణ ఎస్సై మధు ప్రసాద్ లు అందజేశారు. రెండో మ్యాచ్లో మాస్టర్స్ లెవెన్ ఖమ్మం జట్టు సన్ స్టార్స్ మణుగూరు లెవెన్ జట్టుపై 79 పరుగుల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మాస్టర్ లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేశారు. ఈ జట్టులోని ఇమ్రాన్ 35 బంతుల్లో 52 పరుగులు,సూర్య 22 బంతుల్లో 31 పరుగులు చేశారు. 165 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన సన్ స్టార్స్ జట్టు కేవలం 85 పరులకు ఆలౌట్ అయ్యారు. మాస్టర్స్ లెవెన్ జట్టులోని టీవీఎస్ నారాయణ తేజ 2.5 ఓవర్లలో కేవలం 9 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీయడంతో మేన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేశారు. ఈ అవార్డును టీఎన్జీవో అధ్యక్షులు డెక్క నరసింహారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, టోర్నమెంట్ గౌరవ సలహాదారులు ఎస్కే అజీమ్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున,కన్వీనర్ ఎస్ కే సలీం, ఆర్గనైజింగ్ కార్యదర్శి గుమ్మలూరు శ్రీనివాసరావు, కోశాధికారి కుంచాల సదానందం, బాలమురళీకృష్ణ,చందు, గోపి, పి తిరుమలరావు, సీతారామరాజు,ఎండి పాషా, సుంకర శేషుబాబు తదితరులు పాల్గొన్నారు

## శారాజిపేట ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్న బీర్ల ఐలయ్య.



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 03 :**యాదాద్రి భువనగిరి జిల్లా అలేరు మండలం శరాజిపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.అభయా హస్తం గ్యారెంటీ లు ప్రజల వద్ద నుండి ఎన్ని స్వీకరించారో అధికారుల అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన హరి వర్ధన్ రెడ్డి



**సి.కే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి , తెలంగాణ రాష్ట్రానికి నూతన దశ, దిశను తీసుకురాబోతున్న గౌరవ టిపిసిసి అధ్యక్షులు, ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి మరియు కార్యకర్తలు

## సింగరేణి సీ, ఎండి గా భాధ్యతలు చేపట్టిన బలరాంకు శుభాకాంక్షలు తెలిపిన సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరుగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన బలరాం కు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హైద్రాబాదులోని సింగరేణి భవన్లో బలరాం కు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన భూగర్భ గనుల ఏర్పాటుపై ప్రత్యేక ద్రుష్టి సారించి కోల్ బెల్ట్ ప్రాతాల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి సింగరేణి ప్రాంతాలను అభివృద్ధి చేయాలనీ కోరారు. గుర్తింపు సంఘం ఏఐటీయూసీగా అధికార యంత్రంగానికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని, కార్మికుల సంక్షేమం, సమస్యల పరిస్కారం కోసం సమిష్టిగా కృషి చేద్దామని సూచించారు.

## రెండో వార్డ్ లో అయోధ్య రామాలయం నుండి వచ్చిన సీతారామచంద్రస్వామి అక్షంతలు పంపిణీ

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 3 :( సీకే న్యూస్ )** షాద్ నగర్ లోని రామ్ మందిరంలో బుధవారం రోజు భవ్యమైన అయోధ్యా రామ మందిరం నుండి వచ్చిన పవిత్రమైన అక్షింతలను తీసుకొని రెండో వార్డ్ లో భక్తులకు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ రైల్వే స్టేషన్ మాస్టర్ సుబ్బారావు దంపతులు మల్లికార్జున్ గౌడ్,చెట్ల వెంకటేష్, రంగ రెడ్డి శ్రీనివాస్ చారి, సిద్దల శ్రీనాథ్, మహేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, ప్రమోద్,ఇప్పలపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు జై శ్రీరామ్.



# అభయ హస్తం దరఖాస్తు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్







**సీకే న్యూస్ రిపోర్టర్ : విజయ్, జనవరి,3:** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో ఏర్పాటు చేసిన అభయహస్తం దరఖాస్తు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ సందర్శించారు. అనంతరం దరఖాస్తు కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రజలకు అర్థమయ్యే విధంగా దరఖాస్తు ఫామ్ లోని ప్రతి ఒక్కటి అడిగి తెలుసుకోవాలని అధికారులు కోరారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీల పథకాలు దరఖాస్తు చేసుకునే వారికి క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి పంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి ఈవో ఉమ ఆరే శ్రీనివాస చారి వ్యవసాయ శాఖ అధికారి ఎండితాజుద్దీన్ సెక్రటరీలు పంచాయతీ అధికారులు పాల్గొన్నారు

# దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో



**సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి**

TMRPS రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుసింగపాగ జంగయ్య మాట్లాడుతూ

**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం జనవరి 3:( సి కే న్యూస్)** సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు..,స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.. స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి. స్త్రీపురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి%ా% అందరూ సమానంగా బ్రతకాలి%ా% అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి. నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పది. తెలుపు 1831 జనవరి 3నట్ మహారాష్ట్రలోని సతారా జిల్లా నమ్ గావ్ లో సావిత్రిబాయి జన్మించింది. 1847 నాటికి భర్తతో కలిసి బాలికలకోసం పూనేలో మొదటి పాఠశాల ప్రారంభించారు. ఈ పాఠశాల నడపటం కొందరికి నచ్చలేదు. దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచేదారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేశారు.

సామాజిక సేవ నాయకులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేది. పట్టు వీడక వారు సాగించిన విద్యా ఉద్యమానికి తక్కువ కాలంలోనే సహకారం గుర్తింపు లభించాయి.ఒకరు తమ ఇంటి ఆవరణను బడి కోసం ఇస్తే, కొంత మంది పుస్తకాలు సేకరించారు. మోరోవిఠల్, వాల్వేకర్, దియోరావ్ వంటి ప్రముఖులు పాఠశాల నిర్వహణకు సహకరించారు.1851లో మరల పాఠశాల ప్రారంభించారు.బాలికల చదువు కోసం, విద్యాభివృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసింది.1852లోనే మహిళాసేవ మండల్ పేరిట మహిళా సంఘాన్ని స్థాపించారు. వితంతువుల పట్ల వివక్ష, అక్రమ సంతానం పేరిట శిశువుల హత్యలకు వ్యతిరేకంగా వివిధ పోరాటాలు నడిపారు. అనాథ బాలలు, బాలికలు అందరూ తమ బిడ్డలేనని భావించారు. 1874లో ఒక వితంతువు బిడ్డను పూలే దంపతులు దత్తపుత్రుడిగా స్వీకరించారు.ఆ బిడ్డకు యశ్వంత్ అనే పేరుపెట్టి పెద్దవాడిని చేసి డాక్టర్ను చేశారు.1873లోనే సత్యశోధక్ సమాజం మహిళా విభాగం పేరిట కులాంతర వివాహాలు అనేకం జరిపించారు. భార్యను కోల్పోయిన ఒక యువకుడికి తన స్నేహితురాలి బిడ్డతో పెండ్లి చేశారు సావిత్రిబాయి భర్తతోపాటు తాను కూడా అన్ని కష్టాల్ని అవమానాల్ని సహించింది. సావిత్రీబాయి ప్రపంచచరిత్రలోనే భర్తతోపాటు ఉద్యమ జీవితంలో కలిసి నడిచిన ఆదర్శ సహచరిగా ఆమె నిలిచిపోయింది. సావిత్రిబాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకితమైంది. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదు.

అనాథ స్త్రీలకు, పిల్లలకు శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేయించింది. సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వితంతు వివాహాలు జరిపించింది. 1890లో భర్త జ్యోతిరావు పూలే మరణిస్తే అంత్యక్రియలు జరిపే సందర్భంలో బంధువులు, దత్తపుత్రులు ఘర్షణ పడుతుంటే తానే చితికి నిప్పు అంటించి అంత్యక్రియలు పూర్తి చేసింది. ఆమె తెగువకు యావత్ భారతదేశం దిగ్భ్రాంతి చెందింది అన్నారు

**గిరిజన నాయకులు ఈశ్వర్ నాయక్ సూర్య నాయక్ మాట్లాడుతూ**

సావిత్రిబాయి పూలే గొప్ప కవి, రచయిత్రి, చక్కటి ఆలోచనలు, త్యాగం, సేవ, నిబద్ధత కలిగిన మహిళ. 1854లో కావ్యపూలే అనే ఒక కవితా సంపుటి రచించారు. అభంగ్ అనే రచన ఆనాటి సామాజిక పరిస్థితులకు అద్దం పట్టేలా ఉండేది. సూటిగా, సరళంగా ప్రకృతి వర్ణన జానపద కళలు, ప్రతిబింబించే కావ్య రచనలు చేశారామె. 1891లో ప్యాన్కాశీ సుభోధ్ రత్నాకర్ 11 పేరిట కవితా సంపుటిని ప్రచురించారు. క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రీబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతారగా వెలుగొందుతూనే ఉంటుంది.. యావత్ భారత దేశ ప్రజలందరూ సావిత్రిబాయి పూలేకు రుణపడి ఉంటామని తెలిపారు

# శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరం లో ప్రత్యేక పూజల్లో పాల్గొని

- **అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**( సి కే న్యూస్)**షాద్ నగర్ పట్టణం లోని శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరం లోఅయ్యప్ప స్వాములకు పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా అయ్యప్ప స్వామికి విష్ణువర్ధన్ రెడ్డి గారి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

ఈయొక్క కార్యక్రమం లో విష్ణువర్ధన్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు నారాయణ రెడ్డి,విజయ్ బాస్కర్,ఇస్నాతి శ్రీనివాస్, పసుల నర్సింహా యాదవ్, ఆకుల ప్రదీప్, నరేందర్ రెడ్డి,కుమార్ గుప్త, గణేష్, కిషన్, మహేందర్ రెడ్డి, రమేష్, కుమ్మరి మహేష్,తదితరులు పాల్గొన్నారు.







# కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్.

- **జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవానికి రావాలని వినతి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ బుధవారం కేంద్ర మంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పట్టు వస్త్రాన్ని ఆయనకు అందచేశారు . ఈ సందర్భంగా రంగాకిరణ్ మాట్లాడుతూ జిల్లా కార్యకర్తల అందరికీ అందుబాటులో ఉండే విధంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అన్ని హంగులతో,సకల సౌకర్యాలతో ఆహ్లాదకర వాతావరణంలో ప్రకాశం స్టేడియం మెయిన్ గేట్ ఎదురుగా జిల్లా కోర్టు ప్రక్కన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయబడిందని కిషన్ రెడ్డి కి తెలియచేసినట్టు తెలిపారు.. కార్యాలయ ప్రారంభోత్సవము కిషన్ రెడ్డి చేతుల మీదుగా జరగాలని జిల్లా కార్యకర్తలు కోరుకుంటున్నారని వారికి తెలిపారు. . దీనికి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చినట్టు రంగా కిరణ్ తెలిపారు. త్వరలో జరగబోయే ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు, నాయకులు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ పిలుపునిచ్చారు.

# కొత్త పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,** భద్రాచలం నియోజకవర్గ పరిధి లో గల భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనానికి భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల తో భద్రాచలం పట్టణ నూతన భవనాన్ని దాదాపు 2.5 కోట్ల కేంద్ర నిధులతో నిర్మింస్తున్నామని, దాదాపు ఏడాది కాలం లోపే ఈ భవనం నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ సి ఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ లు మధుప్రసాద్, పీవీఎన్ రావు, విజయలక్ష్మి, పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డీఈ రాందాస్, గుత్తేదారు మాలకొండయ్య, పాల్గొన్నారు.

# ఖమ్మం డిసిసిబి చైర్మన్ రేసు లో తుళ్లూరి బ్రహ్మయ్య ..?



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 03,** ఖమ్మం జిల్లా డిసిసిబి బ్యాంకు చైర్మన్ రేసు లో తుళ్లూరి బ్రహ్మయ్య పేరు ప్రధానంగా వినిపిస్తోంది. డిసిసిబి చైర్మన్ గా ప్రస్తుతం కొనసాగుతున్న కురాకుల నాగభూషణం పై అవిశ్వాసానికి సిద్ధం చేయనున్నట్లు తెలుస్తోంది. కురాకుల నాగభూషణం రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు

అనుకూలంగా ఉన్నారని అభియోగం తో అ పదవి నుంచి కురాకుల ను తప్పించేందుకు సమీకరణ ను అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు పూనుకున్నారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలలో మంచి మెజారిటీ సాధించి జిల్లా కు మూడు మంత్రి పదవులు లభించడంతో జిల్లాలో కాంగ్రెస్ మంచి జోష్ మీద ఉంది. ఇదే అదనుగా భావించిన కాంగ్రెస్ డిసిసిబి చైర్మన్ పదవి పై అవిశ్వాసానికి సిద్ధం మవుతుంది. ఈ నేపథ్యంలో డిసిసిబి చైర్మన్ పదవి కోసం బ్రహ్మయ్య, ఖమ్మం కు చెందిన ఎలగొండ స్వామి ఇరువురు తీవ్ర స్థాయిలో పోటీ పడుతున్నారు. హోరా హోరీగా తలపడుతున్న చైర్మన్ పదవి ఎవరికి దక్కేనో వేచి చూడాలి మరి. ఇరువురి లో బ్రహ్మయ్య రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు కాగా, స్వామి రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు అనుచరులు గా కొన సాగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం లో కీలకంగా ఉన్న మంత్రి పొంగులేటి ప్రధాన అనుచరుడు గా ఉన్న బ్రహ్మయ్య కే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.